
# తన దాకా వస్తే...



ఈలపాట పాడుకుంటూ ఇంటికొచ్చిన రామారావును చూసి ఆశ్చర్యపోయింది సీత. గ్లాసులో మంచినీళ్లు అందిస్తూ అంది.

"ఏంటండోయ్ ఈ వేళ ఇంత హుషారుగా ఉన్నారు? ప్రమోషన్ లాంటి వార్తేమైనా తెలిసిందా' 'నవ్వుతూ అంది.

"అబ్బబ్బ... నా సంతోషానికి ఎప్పుడూ ఆఫీసు విషయాలు తప్ప ఇంటి విషయాలు కారణం కాకూడదా?" గ్లాసు బల్లమీద పెడుతూ అన్నాడు.

"ఆ ఇంటి విషయాలు మీకు ఇంత సంతోషాన్ని కలిగిస్తాయా! చాలా ఆశ్చర్యంగా ఉందే..." ముఖం తుడుచుకోడానికి టవల్ అందిస్తూ అంది.

"నా విషయంలో తప్ప నీకు ఏవీ ఆశ్చర్యాన్ని కలిగించవుకదా?" ఫ్యాన్ వేగాన్ని పెంచుతూ అన్నాడు.

మే నెల ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు కమ్మరికొలిమిలో బాగా కాల్చబడ్డ ఇనుప గుండులా ఎర్రగా ఆకాశంలో వేళ్లాడుతూనే ఉన్నాడు టైమ్ ఐదున్నర అయినా.

"నా మీద విసురులు ఎప్పుడూ ఉండేవే కానీ అసలు సంగతిచెప్పండి" ప్లేట్‌లో టిఫిన్ పట్టుకొస్తూ అంది.

'పిల్లలకు సెలవులు ఇచ్చారుకదోయ్"

"ఇస్తే?"

"ఇస్తే ఏముంది... మీ పుట్టింటికి వెళ్ళవా...!"

"వెళ్తే!"

"వెళ్తే ఏముంది... మీరు వెళ్తారు... అంతే..."

"వెళ్తే వెళతాం... వెళ్లకుంటే?"

"వెళ్ళరు. ఆ వెళ్ళరు కాదు.. మీరు తప్పకుండా వెళతారు"

"అబ్బబ్బ... ఏవిటండీ మీ గోల... సెలవులిచ్చారు... ఇస్తే ప్రతి ఫంవత్సరం మా పుట్టింటికి వెళ్ళాలని ఉందా"

"అంత కోపం తెచ్చుకోకోయ్. వెళ్ళాలని రూలేం లేదు... కానీ మనం... ప్రతి సంవత్సరం వెళుతూనే ఉంటాంగా... ఈ సారి సెలవులు

దాశరథి విజయలక్ష్మి

ఇచ్చి వారంపది రోజులైనా నువ్వామాట ఎత్తటంలేదు... మరి'' నసుగుతూ అన్నాడు రామారావు.

''ప్రతి సంవత్సరం వెళుతూనే ఉన్నాము. ఈ సంవత్సరం వెళ్ళాలనుకోవడం లేదు... వెళ్లను... ఇంతకీ అసలు మేం వెళితే మీకేమిటి వెళ్ళకపోతే మీకేమిటి? ఇంట్లో హాయిగా కులుకుదామనుకుంటున్నారా...''

''నీ ఆడబుద్ధి పోనిచ్చుకున్నావుకాదే... నీ 'కులుకు' అనే మాట వెనక ఉన్న అర్థాన్ని గ్రహించలేని వెర్రివాణ్ణి కానుగానీ... ప్రతిసారీ వెళుతున్నప్పుడు ఈ సారి వెళ్ళకపోవడానికి కారణమేమిటి?''

''మీకు ప్రతిదానికీ కారణం చెప్పాలా... అసలు మీరు ఇంత బలవంతంగా ఎందుకు పొమ్మంటున్నారో? కారణం చెప్పండి...''

''చెప్పక తప్పదా... ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయా!''

''అవును''

''సూర్యుడు వేంకు అనుతున్నాడా''

''ఊ...''

''ఇది మే నెలా?''

''అయితే...''

''వచ్చేది జూనేనే...''

''ఇంతకీ ఏమిటట...''

జూన్‌లో పిల్లలకు స్కూల్స్ రీఓపెన్ అవుతాయి.

''అయితే...''

''వాళ్లకి బుక్స్, యూనిఫారమ్స్... షూస్... ఇవన్నీ కొనాలా''

''తప్పదుగా''

''అందుకోసమే ఈ నెల పదిహేను రోజులు మీ వాళ్ళింటికి వెళ్లమని చెప్పేది...''

''అయితే వినండి... ఈ కారణాలన్నీ ఉన్నాయి కాబట్టే నేనూ వెళ్ళనూ అంటున్నాను''

''అదికాదు సీతా...'' బతిమిలాడుతున్నట్టుగా అన్నాడు.

## లవ్... డబ్...

''నా గర్ల్‌ఫ్రెండ్ ఎపుడు లవ్‌లెటర్స్ రాయదు గురూ. అవసరమైతే కలిసి మాట్లాడుకుంటాం'' చెప్పాడు రవి తన ఫ్రెండ్‌తో...

''ఏం ఎందుకనిరా! నీ ఫ్రెండ్‌కి చదువురాదా?''

''అబ్బే అదికాదురా... ఆవిడ మెడిసన్ చదువుతుంది. లెటర్ రాస్తే బొత్తిగా అర్థంకాదు'' చెప్పాడు అసలు విషయం రవి.

— నాగమల్లి

''ఏదికాదు...'' విసురుగా అంది సీత.

''చూడు ఇప్పుడు కాకపోతే మనకు అవకాశం దొరకదు. ఇప్పుడయితేనేం పిల్లలకు సెలవులు వస్తాయి. వాళ్ళు హాయిగా అమ్మమ్మగారింట్లో ఎంజాయ్ చేయొచ్చు. నువ్వూ మీ అమ్మ నాన్నలతో, తమ్ముళ్ళూ, చెల్లెళ్లలతో హాయిగా కాలం గడపొచ్చు. మీరు వెళ్ళాక నేను అంతో ఇంతో తిని, ఎంతో వెనకేసి వచ్చే జూన్ ఖర్చుకి డబ్బుదాచొచ్చు! నువ్వు కనికరిస్తేనే ఈ రామారావు సంసారాన్ని ఈదగలడు...''

''చూడండి... మనకెంత మంది పిల్లలు!''

''ముగ్గురు''

''అవునుకదా! మా అమ్మానాన్నలకి ఎంతమంది...''

''ఎంత మందేమిటి నువ్వూ...''

''నన్ను తీసెయ్యండి మిగిలినవాళ్ల సంగతి...''

''నీ తర్వాత రమ, ఉమ, పాప, పెద్దాడు, చంటి...''

''అంటే''

''అంటే మొత్తం నువ్వుకాక ఐదుగురు...''

''అవునా ఐదుగురు... మీరు ఈ ముగ్గురిని పెంచడానికే ఇంతలా బాధపడిపోతున్నారే మరి మా నాన్నగారు ఆ వచ్చే నాలుగు రాళ్లతో ఏం సంసారం చెయ్యగలరు... వాళ్లను ఎలా చదివించగలరు... ఇలా మనం నెలల తరబడి వాళ్ళ ఇంటి మీద పడి తింటుంటే వాళ్ళు ఏడుగురు ప్లస్ మేం నలుగురం వెరసి పదకొండుమందిని ఆయన ఎలా పోషించగలడు... మనకేం హాయిగా ఇక్కడ గూడ బెట్టుకుంటాం కానీ వాళ్ల సంగతి ఆలోచించామా?

''తల్లీ దండ్రీ అన్నాక ఇవన్నీ భరించాలి...''

''భ...రిం...చా...లి. ఎందుకు భరించాలి... పెళ్ళిచేశారు. వాళ్ళ బాధ్యత తీరిపోయింది. మనకు ఎన్ని ఖర్చులుంటాయో వాళ్ళకు అంతకు రెట్టింపు ఖర్చులుంటాయి. వాళ్ళు ఏమీ అనటంలేదుకదా అని ఖర్చు వాళ్లమీద నెట్టకూడదండీ...''

''అయితే నువ్వనేది ఏమిటి...?''

''ఏం లేదు.. పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. ఖర్చులు పెరుగుతున్నాయి. అందుకే ఈ సారి వెళ్లకుండా ఇక్కడే ఉందామనుకుంటున్నాను. అమ్మానాన్నని పిల్లల్ని చూడాలని నాకు మాత్రం ఉండదా... కానీ ఇన్నాళ్లకు నాకు తెలిసిందండి... వాళ్ళకూ ఖర్చులుంటాయి. వాళ్ళకూ ఇబ్బందులుంటాయి. వాళ్ళను గురించీ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని ఇప్పుడు తెలిసింది. ఇకనుంచైనా ఆలోచించటం నేర్చుకోవాలి...''

''ఎవరు తల్లీ నీకు ఇంత నీతిబోధ చేసింది...''

''ఈ రోజొక కథ చదివానండి... అందులో నా లాంటి తెలివితక్కువది తల్లిదండ్రుల ఇంటిమీద పడి నెలల తరబడి తినేది... మొగుడి మాట విని... కానీ ఆ తల్లిదండ్రులు పడేవేదన అంతా ఇంతా కాదు... తన సొంతకూతురని, దాని పిల్లల్ని వెళ్లమనలేక అప్పులుచెయ్యలేక...''

''చాలుచాలు ఇక ఆపు... ఇంతకీ నువ్వు వెళ్ళనంటావు. పిల్లలు గోల పెడితే...''


''పిల్లలూ పెద్ద వాళ్లవుతున్నారు. వాళ్ళకూ బాధ్యతలు తెలుస్తున్నాయి. వాళ్ళకీ అర్థమయ్యేట్టు చెప్పాను. లేకపోతే వాళ్ళా ఇన్నాళ్లా ఊరుకునేది...''

''సరి సరి... ఇక నుంచి కాస్త చూసి ఖర్చు చేయటం నేర్చుకో...''

''ఏమండోయ్ మాట'' వెళ్ళిపోతున్న రామారావుని పిలిచి ఆపింది...

''ఆ ఏమిటి... నేను బజారుకి వెళ్ళిరావాలి...''

''ఎందుకండీ అంత కోపం... మన స్వార్థం కోసం ఇతరులను కష్టపెట్టకూడదు. అంతకీ కాకపోతే నేనొక్కదాన్ని వెళ్లి మా అమ్మనాన్నలను చూసి వస్తాను.



"ఆ... సరే ఘనకార్యం చేస్తావుకానీ... ఏమిటి సంగతి..."

"ఎందుకంత విసుగు... ఇవేళ ఒక ఉత్తరం వచ్చింది..."

"ఎక్కడినుంచి మీ అమ్మ వాళ్ల దగ్గర్నుంచా..." ఉత్సాహం తొంగిచూసింది రామారావుగొంతులో.

"కాదు... మీ చెల్లెలు లక్ష్మి దగ్గర్నుంచి..."

"ఏమని..." విసుగ్గా అన్నాడు.

"వదినా! ఈ సారి సెలవులకు మీ పుట్టింటికి వెళ్ళటంలేదని రాశావుగా... పిల్లలకి సెలవులు... ఒకటే గోల... హైదరాబాద్ వెళ్దాం... అత్తయ్య మామయ్యలను చూద్దాం అని. కాబట్టి ఈ సారి సెలవులకు అక్కడికి వద్దామనుకుంటున్నాము. మీ అన్నయ్యగారూ కూడా సెలవు పెడదామనుకుంటున్నారు. మిమ్మల్ని చూసి చాలా రోజులైంది... ఈ నెల మూడో తారీఖున గోల్కొండకి రాగలము... అని రాసింది" ఓరకంటితో రామారావు చేష్టలను పరిశీలిస్తూ అంది సీత.

"ఊ...ఊ దానికిముందే రాశావూ వెళ్లటం లేదని... మంచిపనిచేశావు... ఇక ఈ సంసారం బాగుపడదు..." తన విసుగు, చేతకాని తనాన్ని చెప్పులమీద చూపిస్తూ వాటిని నేలకు ఒకసారి గట్టిగా కొట్టి వేసుకొని చకచకా రోడ్డుమీద పడ్డాడు రామారావు.

కిసుక్కున నవ్వుకుంది సీత రామారావు మనస్తత్వానికి. ఏమిటి ఈ మనిషి... ఇతరుల కష్టాల్ని ఎందుకు చూసి అర్థం చేసుకోడు... తనకున్న ఇబ్బందులే ఎదుటివాళ్లకీ ఉంటాయని ఎందుకు తెలుసుకోలేడు. అయినా మనిషిలో ఇంత స్వార్థం ఉండకూడదు. లక్ష్మిరాసిన ఉత్తరంలోని చివరి వాక్యాలు మళ్లీ చదివింది సీత...

"వదినా... కష్టాలు అందరికీ ఉంటాయి. వాటిని నేను అర్థం చేసుకోగలను. మేం వస్తున్నామనగానే అన్నయ్య గుండె గుభేలు మంటుంది. అన్నయ్య మనస్తత్వమే కాదు, ఎవరి ఇంటి పరిస్థితులైనా అర్థం చేసుకోగలను. మేం వచ్చినా సరిగ్గా వారం రోజులే ఉంటాం. అంతకన్నా ఒక్కరోజుకూడా ఎక్కువ ఉండం. అన్నయ్యకు ఈ విషయం ముందే చెప్పు. లేకపోతే వీళ్ళెప్పుడు వెళతారా అని అనుకోగలడు... ఉంటాను ఇట్లు నీ లక్ష్మి.

ఒక తల్లికి పుట్టినపిల్లలే అయినా లక్ష్మికి ఈయనగారికి మనస్తత్వంలో ఎంత తేడా... ఇది అన్నాచెల్లెళ్లలో ఉన్న భేదమా లేక... ఆడ, మగలో ఉన్న భేదమా...

దూరంగా రామారావు ఈడుస్తున్న చెప్పుకాళ్లతో నెమ్మదిగా నీరసంగా నడుస్తూ ఉన్నాడు.

సీతకు నవ్వు ఆగటంలేదు... అలా తెరలు తెరలుగా నవ్వుతూనే ఉంది... వాన తుంపరలా... ○


స్త్రీలందరికోసం
వివాహితలందరికోసం—
కన్నెలకోసం, కన్నతల్లులకోసం



అందరు మహిళలకూ ఇదో
అద్భుత శీర్షిక
తమను తాము దర్శించుకొనేందుకు
వీలైన కరదీపిక

స్త్రీపర్వం

తొలినుంచీ చదవండి...
మిమ్మల్ని మీరు తెలుసుకోండి!!
'తురగా అనూరాధ' నిర్వహించే ఈ శీర్షిక
అతిత్వరలో...